# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 JUNE No. 07


## THE HOLY BIBLE

Please memorize this portion

యెషయా 54:13-17

13. నీ పిల్లలందరు యెహోవాచేత ఉపదేశము నొందుదురు నీ పిల్లలకు అధిక విశ్రాంతి కలుగును.

14. నీవు నీతిగలదానవై స్థాపింపబడుదువు నీవు భయపడనక్కరలేదు, బాధించువారు నీకు దూరముగా నుందురు భీతి నీకు దూరముగా నుండును అది నీ దగ్గరకు రానేరాదు.

16. జనులు గుంపుకూడినను వారు నావలన కూడరు నీకు విరోధముగా గుంపుకూడువారు నీ పక్షపు వారగుదురు.

16. ఆలకించుము, నిప్పులూది తన వృత్తికి తగినట్టుగా పనిముట్టు చేయు కమ్మరిని సృజించినవాడను నేనే నాశనము చేయుటకై పాడుచేయువాని సృజించువాడను నేనే

17. నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధ-ముును వర్ధిల్లదు. న్యాయ విమర్శలో నీకు దోషారోపణచేయు ప్రతివానికి నీవు నేరస్థాపన చేసెదవు యెహోవాయొక్క సేవకుల నీతి నావలన కలుగుచున్నది, ఇది వారి స్వాస్థ్యము, ఇదే యెహోవా వాక్కు.

## నీకు హానిచేయుటకు దేవుడు ఇతరులను అనుమతించడు!

### GOD WILL NOT ALLOW OTHERS TO HARM YOU!

Sis. Angeline



ప్రపంచమంతట ఉన్న సహోదర మరియు సహోదరీమణులందరికి మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు ఆశ్చర్యకరమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను. మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక ద్వారా మరొకసారి మీతో కలుసుకొను అవకాశము నాకు అత్యంత సంతోషమును కలుగజేస్తుంది. ఆదరణకర్తయైన మరియు సమాధానకర్తయైన దేవుడు మనలో ప్రతి ఒక్కరిని దీవించును గాక!



God has not allowed anyone to harm me

ఇటీవల, నేను యాకోబు జీవితమును అధ్యయనము చేయుచుంటిని, మరియు నేను క్రింది వచనము ద్వారా ఎంతగానో కదిలింపబడ్డాను.

...మీ తండ్రి నన్ను మోసపుచ్చి పదిమార్లు నా జీతము మార్చెను, అయినను దేవుడు అతని నాకు హానిచేయ నియ్యలేదు. - ఆదికాండము 31:7

ఎంతటి శక్తివంతమైన నిశ్చయత! ఈ మాటల గురించి ఆలోచించడానికి- నన్ను గాయపరచుటకు దేవుడు మనిషిని అనుమతించలేదు.

తరువాయి భాగము 3వ పేజిలో


ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!



ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

Pr. S. Sam Selva Raj!

in English, Hindi Language - 1.00 A.M.,
in Tamil & Telugu Language - 2.00 A.M.

and

Tamil & English Message & Prayer

Sunday 8.30 A.M. & 6.00 P.M.

Please Subscribe if you are blessed! Share with whom you love & care!!

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





...అప్పుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును నీ గానుగలలోనుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొర్లి పారును.
సామెతలు 3:10.

ప్రభువు నందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు మహిమగల నామములో మీకు శుభములు!

నేటి దినములలో, మా నెహెమ్యా బైబిల్ కళాశాలల, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, మరియు సంఘముల పరిచర్యల ద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తును అనేక మంది ప్రజలు కలుసుకొనుట ద్వారా మా పరిచర్యలోని ప్రతి ప్రదేశములో చాలా మందికి మేము సువార్తను ప్రకటించుచున్నాము.

మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ వద్ద ఏప్రిల్ 17వ తేదినుండి 21 వరకు విరామ బైబిల్ పాఠశాల నిర్వహించబడినది, అనేకమంది పిల్లలు పాలుపంపులు పొందారు. అనేకమంది సహోదరులు మరియు సహోదరీమణులు పిల్లలకు బోధించి ప్రభువు దగ్గరకు వారిని నడిపించారు. ఇది గొప్ప ఆశీర్వాదముగా ఉండెను.



సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కాని ఇతర సిబ్బంది.



మా సంతోషపురము సంఘమునందు పిల్లలకొరకు విరామ బైబిల్ పాఠశాల.

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించుబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియద్దైయున్నది.


HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

చేపాక్‌లోని మా ప్రధానసంఘమునందు కూడ మే 5వ తేది నుండి 10వ తేది వరకు మేము విరామ బైబిల్ పాఠశాలను మేము నిర్వహించాము, మరియు బాలాజీ నగర్ మరియు వేలచేరి నందు మా శాఖ సంఘములయందు మే 11 నుండి 17 వరకు నిర్వహించాము.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, మా పాఠశాలను మేము జూన్ రెండవ వారమున తిరిగి ప్రారంభము చేస్తాము. దయచేసి ఈ విద్యాపరమైన పరిచర్య కొరకు ప్రార్థించండి, ప్రత్యేకముగా మా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కాని ఇతర సిబ్బంది కొరకు కూడ ప్రార్థించండి.

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు 2026 జూన్ 01వ తేదిన తిరిగి ప్రారంభము చేశాము. పాఠములు తమిళము, ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో చెప్పబడతాయి.

2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకుగాను, తరగతులు మే 30వ తేదిన ముగించబడ్డాయి, మరియు గ్రాడ్యుయేషన్ కార్యక్రమము యమ్. ఆర్. సి హాల్, బాలర్ కల్వి నిలయము, రిచర్డ్సన్ రోడ్, పురసవాకమ్‌నందు సాయంకాలము 5 గంటలకు 2026 జూలై 04వ తేదిన నిర్వహించబడుతుంది.

దయచేసి మా సహకారులు మరియు పరిచర్య అక్కఱలకొరకు ప్రార్థించండి. మేము మీ అభిప్రాయములను మరియు సలహాలను హృదయపూర్వకముగా స్వాగతిస్తున్నాము.

మీ అందరికి దేవుని కృప తోడై యుండును గాక. ఆమేన్!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,**

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

నాకు మరియు నా కుటుంబమునకు వ్యతిరేకముగా సాతాను సఫలమగుటకు అనుమతించలేదు- ఇది అవధానమునుతీసుకొని వస్తుంది. మీరు మీ కొరకు కూడ ఈ వాగ్దానమును ప్రస్తావించుమని నేను ప్రార్థించుచున్నాను.

నాకు హాని చేయుటకు దేవుడు ఎవరిని అనుమతించలేదు!

ఆశీర్వాదమును తాను వెంబడించుటలో ఒకసారి తన సహోదరుని మోసముచేసి, తన తండ్రిని తారుమారుచేసి, మరియు ఇతరులను మోసము చేసిన వ్యక్తి చెప్పుచున్న లోతైన మాటలు ఇవి. అయినప్పటికి యాకోబు జీవితములో ఏదో ఒక అసాధారణమైన సంగతి చోటుచేసుకొన్నది. మానవ ఉపాయములచేత ఆశీర్వాదమును వెదకిన వ్యక్తి నిజమైన ఆశీర్వాదము కొరకు దేవునితో పోరాడిన వ్యక్తిగా అతడు మార్పు చెందాడు.

యాకోబు జీవితము నిజముగా ఆకర్షణీయమైనది. మోసము చేసినవాడు మోసపరచబడే వ్యక్తిగా మారిన వ్యక్తియొక్క ప్రయాణము మరియు ఒకప్పుడు యుక్తిగా ప్రవర్తించిన వ్యక్తి చివరికి తనను తాను తగ్గించుకున్నాడు, యాకోబు యొక్క లోపాలు, ఓటములు మరియు ఇబ్బందులు ఉన్నప్పటికీ, దేవుడు అతనితో నిలిచియున్నాడు. యాకోబు పొరపాట్లు మరియు అసంపూర్ణ ఎంపికలు ఉన్నప్పటికి దేవుడు తన ఉద్దేశమును నెరవేర్చుటకు కొనసాగాడు.

మనము ఆదికాండము 31వ అధ్యాయమును చదివినప్పుడు, మనము శక్తివంతమైన సత్యమును చూస్తాము. తన ప్రణాళికను నెరవేర్చుటకు దేవుడు ఏ పరిస్థితినైన ఉపయోగించుకొనగలడు.

యాకోబు పరుగెత్తుచున్నప్పుడు, ఇబ్బంది-పడుచున్నప్పుడు లేక భయముతో నటించుచున్నప్పుడు కూడ, దేవుడు సమీపించుచుండెను, కాపాడుచుండెను, మరియు అతని గమ్యస్థానమును రూపు దిద్దుచుండెను. ఆయన దృష్టినుండి ఏదియు తప్పించుకొనలేదు.

మనము యాకోబు జీవితమును చాలా జాగ్రత్తగా గమనించినట్లయితే, తెలివిగలిగిన వ్యక్తిగా, వివేకము కలిగిన వానిగా మరియు వ్యూహాత్మకతో కూడిన ఆలోచనలు కలిగినవాడుగా మనము చూస్తాము. పరిస్థితులను ఏ విధముగా తారుమారు చేయాలో తెలిసినవాడు. తన సహోదరుడైన ఏశావు జ్యేష్ఠత్వమును సంపాదించుకున్నాడు మరియు మోసము ద్వారా తన తండ్రియొక్క ఆశీర్వాదమును దొంగిలించాడు. తన స్వంత ప్రయత్నముల ద్వారా దేవుని అనుగ్రహము పొందగలనని యాకోబు విశ్వసించాడు. అయితే నిజమైన ఆశీర్వాదము మానవ ప్రయత్నము నుండి కాదు దేవుని నుండి మాత్రమే వస్తుందని అతడు తరువాత గ్రహించాడు.

కాబట్టి దేవుడు అతనిని శుద్ధిచేయుటము ప్రారంభము చేశాడు, మృదువుగా కాదు, అయితే అగ్నిలో పుటము వేయుబడు బంగారమువలె. మోసము, కష్టము, భయము మరియు సంఘర్షణ అనుభవించుటకు దేవుడు యాకోబు జీవితములో అనుమతించాడు. యాకోబు సహనము కోల్పోయి ఏడ్చేంతవరకు దీనిని అనుమతించాడు.



నేను నిన్ను పోనియ్యను

... నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యననెను. - ఆదికాండము 32:26

ఈ మార్పు రాత్రికి రాత్రే జరుగలేదు.

## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!




భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మేము చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

దేవుడు యాకోబును దీర్ఘ మరియు కష్టతరమైన ప్రయాణము ద్వారా తీసుకొని వెళ్లాడు. అయినప్పటికి, దీనియంతటిలో దేవుడు అదుపులోనే ఉన్నాడు. యాకోబును నాశనము చేయుటకు మనుష్యుల ఆలోచనలను ఆయన అనుమతించలేదు, ఏలయనగా ఆయన ప్రణాళిక యాకోబు యొక్క పొరపాట్లకన్న గొప్పది.

## 1. ప్రజలు ప్రణాళికలు రచిస్తున్నప్పుడు, దేవుడు వాటిని ఆపివేయును!

యాకోబు జీవితములో, మనము ఒక లోతైన పాఠమును చూడగలము. తన తండ్రిని మరియు సహోదరుని మోసము చేసిన తరువాత, తన భవిష్యత్తును క్షేమముగా ఉంచుకున్నానని యాకోబు ఆలోచించాడు. అయితే దేవుడు అతనికి ఒక లోతైన సత్యమును నేర్పించాలి అనుకున్నాడు. నేనే ఆశీర్వాద-మునకు మూలమును.



*Changed my wages ten times*

దీనిని నేర్చుకొనుటకు, యాకోబు తన మామయైన లాబానుతో జీవించాడు- ఈయన యాకోబుకు తగిన గుణపాఠము నేర్పిన వ్యక్తి. లేఖనము సెలవిచ్చునదేమనగా లాబాను ... నా (యాకోబు యొక్క) జీతమును పదిసార్లు మార్చాడు... - ఆదికాండము 31:7. అతడు యాకోబును మోసముచేయుటకు, వంచించడానికి మరియు అతని బలహీనతను ఆసరగా తీసుకోవడానికి ప్రయత్నించాడు.

దేవుడు ఒక ఉద్దేశము కొరకు దీనిని అనుమతించాడు- కాబట్టి యాకోబు మోసపరచబడుట అను అనుభవమును గ్రహించగలడు మరియు మానవ ప్రయత్నము మీద కాకుండ దేవుని మీద ఆధారపడుట నేర్చుకొంటాడు.

అయినప్పటికి, ఈ శుద్ధి చేసే సమయములో కూడ, దేవుడు ఒక సరిహద్దును నియమించాడు. లాబాను దాటకూడని ఒక పరిమితి ఉండెను. యాకోబు నిశ్చయముగా ప్రకటించాడు.

దేవుడు అతని నాకు హాని చేయనియ్యలేదు. - ఆదికాండము 31:7

ఇది శక్తివంతమైన సత్యమును బయలుపరు-స్తుంది. దేవుని పిల్లలకు వ్యతిరేకముగా ప్రతి ప్రణాళికకు ఒక దైవిక పరిమితి ఉన్నది.

- ప్రతి మానవ ప్రణాళికకు దేవునిచేత నియమించ-బడిన సరిహద్దు ఉంటుంది.
- ప్రతి దాడి ఆయన అధికారముచేత నియంత్రించ-బడుతుంది.
- ఇందుకోసమే మనము ఇప్పటివరకు బ్రతికి-యున్నాము. దేవునికే స్తోత్రము!

యెషయా 54:17 మనకు జ్ఞాపకము చేయునదేమనగా:

నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు....

ఆయుధములు రూపింపబడవచ్చును

దాడులు పెరగవచ్చును

మీ కుటుంబమునకు, వివాహమునకు, వ్యాపారమునకు, పరిచర్యకు, లేక పిలుపునకు వ్యతిరేకముగా ప్రణాళికలు రూపింపబడవచ్చును.

అయితే ప్రభువుతో మనము దగ్గరగా నడుచుచున్నంతకాలము-నమ్మకముగా మరియు చాలా సన్నిహితముగా- మనకు వ్యతిరేకముగా చివరకు ఏది విజయము సాధించదు.

ప్రజలు ప్రణాళికను రచించినప్పుడు, దేవుడు దానికి అడ్డుకట్టను వేయును.

## 2. దేవుడు మనలను దృశ్యమైన మరియు అదృశ్యమైనవాటినుండి కాపాడును!

మనము చూడగలుగు అపాయములను గురించి మనము తరచుగా సాక్ష్యము ఇచ్చుదుము, అయితే మనము చూడని లెక్కలేనన్ని అపాయముల-నుండి దేవుడు మనలను కాపాడుటను మరచిపోదుము.



జంతువులు అడవిజంతువులచేత చీల్చబడ్డాయి

లాబాను తన జీతమును మార్చుటను గురించి యాకోబు మాట్లాడాడు, అయితే దాచబడిన అనేక బెదిరింపులు ఉన్నాయి. అతడు ఈ విధముగా చెప్పెను: దుష్ట మృగములచేత చీల్చబడినదానిని నీ యొద్దకు తేక ఆ నష్టము నేనే పెట్టుకొంటిని (ఆదికాండము 31:39).

దుష్టమృగములు మందపై దాడిచేసినప్పుడు, యాకోబు కూడ ప్రమాదములో తనకుతాను ఉండెను. దొంగలనుండి, దుష్ట మృగములనుండి, రాత్రివేళ దాడులనుండి ప్రమాదములు ఉండెను- అయినప్పటికి దేవుడు అతనిని భద్రపరచాడు.

యాకోబుకు ప్రతి ప్రమాదము తెలియలేదు- అయితే దేవుడు వాటినన్నిటిని అడ్డుకున్నాడు.

ప్రభువు అతని జీవితములోని ప్రతి వివరమును నిశ్శబ్దముగా గమనించుచుండెను.

ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును.... కీర్తన 121:7

మనము మన ప్రియులను అన్ని వేళలో గమనించలేము- అయితే దేవుడు గమనించగలడు.

అదృశ్యమైన ఎన్ని అపాయములనుండి ఆయన మనలను కాపాడాడు?

మనము గమనించని ఎన్ని ఉచ్చులనుండి ఆయన మనలను కాపాడాడు.

ఆయన కనికరము మనలను సజీవముగా ఉంచినది.

139వ కీర్తన మనకు జ్ఞాపకము చేయునదే-మనగా దేవునికి తెలియనిది అంటు ఏదిలేదు.

మన ప్రార్థనలకు ఎటువంటి జవాబు రావటములేదని మనము భావిస్తున్నప్పుడు కూడ, దేవుడు సంఘటనల వెనుక పనిచేయుచున్నాడు- ఆయన సంపూర్ణ సమయములో (కైరోస్)

ఆయన మన జీవితములో పనిచేయు-చున్నాడు అని మనము చూడలేకపోయినప్పటికి, దేవుడు మనలను గమనించుచున్నాడు.

## 3. దేవుడు మానవ నిర్ణయములను భర్తీచేస్తాడు!

ప్రియమైన దేవుని పిల్లలారా, మీ జీవితమును గురించి ప్రజలు అనేక ప్రణాళికలను రచించవచ్చును, అయితే దేవుడు ప్రతి మానవ నిర్ణయమును భర్తీచేయుటకు శక్తి కలిగినవాడు.

యాకోబు జీవితములో, లాబాను మాటి-మాటికి పదములను మార్చాడు-అయితే

తరువాయి భాగము 8వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2026నుండి 2026 జూలై 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూన్ 19. ప్రతి సమయములో సమయానికి 16 భాషలలో మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ప్రచురించుటకు మాకు సమ్మకముగా సహాయము చేయుచున్న సమర్పణ కలిగిన ఉపసంపాదకులను ఆశీర్వదించినందుకు

జూన్ 20. రెసిడెన్షియల్ మరియు సాయంకాల బైబిల్ కళాశాలల కొరకు విద్యార్థుల ప్రవేశములో మా ప్రయత్నములను ఆశీర్వదించి-నందుకు.

జూన్ 21. 1969 నుండి మాసపత్రిక పరిచర్యకు మా సమర్పణను దేవుడు నిరంతరము ఆశీర్వదించుచున్నందుకు.

జూన్ 22. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క వార్షికోత్సవమును మరియు కిండర్‌గార్టెన్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును 2026 ఏప్రిల్ 10వ తేదిన నిర్వహించుటకు ఆశీర్వదించినందుకు.

జూన్ 23. మా క్షేమమును కోరు ప్రార్థనా వరులు మరియు ఆర్థిక సహకారులను ఆశీర్వదించినందుకు.

జూన్ 24. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల 2025-2026 అకాడమిక్ సంవత్సరమును విజయవంతముగా పూర్తిచేసుకొనుటలో దేవుడు ఆశీర్వదించినందుకు.

జూన్ 25 ప్రతిధ్వనించు పిలుపు యొక్క ప్రధాన సంఘము మరియు దాని శాఖ సంఘముల విశ్వాసులను మరియు నాయకులను దేవుడు ఆశీర్వదించినందుకు.

జూన్ 26. మా సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలల 2025- 2026వ అకాడమిక్ సంవత్సరము విజయవంతముగా పూర్తిచేసుకొనుటకు దేవుడు ఆశీర్వదించినందుకు.

జూన్ 27. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములచేత నిర్వహించబడిన విరామ బైబిల్ పాఠశాలను ఆశీర్వదించినందుకు.

జూన్ 28. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగస్వాములు, మనవులు తెలియజేసే వారు మరియు వారి కుటుంబములను బట్టి.

జూన్ 29. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ వర్తమానములు తమిళము, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీలో ప్రసారమవుటను ఆశీర్వదించినందుకు.

జూన్ 30. ఇంతవరకు పరిచర్యను నడిపించుటకు మరియు కాపాడుటలో మా ప్రయత్నములను సఫలము చేసినందును బట్టి.

జూలై 01. మా ప్రతిధ్వనించు పిలుపు సిబ్బందిని మరియు వారి కుటుంబములను కాపాడుచు మరియు ఆశీర్వదించుచున్నందుకు.

జూలై 02. యౌవన మరియు కిడ్ కేర్ పరిచర్యకొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు, ఇది యౌవనుల మరియు పిల్లల అభివృద్ధి కొరకు.

జూలై 03. 2026 మే 16న నిర్వహించిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల పూర్వపు విద్యార్థుల కార్యక్రమమును ఆశీర్వదించినందుకు.

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

జూలై 04. మరణమునకు గురిచేయు వ్యాధులు మరియు నిరాశచేత ప్రభావమునకు గురియైన ప్రపంచములోని ప్రజల విడుదల కొరకు

జూలై 05. ఈ నెలలో ఆర్థిక అక్కరలు తీర్చబడునట్లు

జూలై 06. మత్తు పదార్థములకు బానిసలై పాఠశాలలకు మరియు కళాశాలలకు క్రమముగా హాజరుకాని పిల్లలు మరియు యౌవనుల విడుదల కొరకు.

జూలై 07. ప్రపంచవ్యాప్తముగా నిర్వహించిన విరామ బైబిల్ పాఠశాల ద్వారా రక్షించబడిన పిల్లలు మరియు యౌవనుల కొరకు.

జూలై 08. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు.

జూలై 09. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలల 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను తగిన విద్యార్థుల ప్రవేశము కొరకు.

జూలై 10. సువార్త వినని మారుమూల ప్రదేశములకు వెళ్లి సువార్తను వ్యాపింపచేయుచున్న విశ్వాసనీయ దైవిక కాపరుల కొరకు.

జూలై 11. వారి పిల్లలను మరియు యౌవనులను పెంచుటలో తల్లిదండ్రులకు కావలసిన దైవిక నడిపింపు కొరకు.

జూలై 12. యౌవన తరము కొరకు ప్రార్థించు యౌవనుల మరియు పిల్లలకొరకైన మా గ్లోబల్ విజన్‌నందు అనేకమంది ప్రవేశించు-లాగున.

జూలై 13. ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కొరకు సమర్పణ కలిగిన పనివారిని దేవుడు అధికముగా లేపులాగున.

జూలై 14. ప్రపంచమంతట ఉన్న అన్ని డినామినేషన్ సంఘములలో ఉజ్జీవము వచ్చునట్లు.

జూలై 15. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్, మరియు ఆయన కుటుంబమును సమస్త విధములైన కీడులనుండి దేవుడు నిరంతరము కాపాడులాగున.

జూలై 16. భూమిమీద ఆయన రాజ్యమును నిర్మించుటకు దేవుడు మాకు ఒక గొప్ప దర్శనమును అనుగ్రహించులాగున.

జూలై 17. ప్రపంచమంతట సమాధానము నెలకొల్పబడుటకు.

జూలై 18. మా సీనియర్ పాస్టర్ యొక్క జీవిత చరిత్రను వ్రాసి పూర్తిచేసే విషయములో సఫలత పొందినందుకు.

4వ పేజీ తరువాయి భాగము

ప్రతిసారి దేవుడు ఫలితమును మార్చివేశాడు.

దేవుడు యాకోబునకు దానిని చేసినట్లయితే, ఆయన నీ కొరకు కూడ దానిని చేయగలడు.

నీకు వ్యతిరేకముగా పనిచేయు పరిస్థితులు ఉండవచ్చును.

- తీర్పు
- డయాగ్నోసిస్
- పరీక్ష ఫలితము
- ఇతరులచేత చేయబడిన నిర్ణయము

అయితే దేవుడు వాటినన్నిటిని అధిగమించ-గలడు.



మేము ఆయన యొద్దకు వచ్చి ప్రార్థించుటకు ప్రయత్నించాము.

మనము చేయవలసినదేమనగా ఆయన యొద్దకు వచ్చి ప్రార్థన చేయుటయే:

ప్రభువా, మీరు నా తండ్రి. నేను మీ బిడ్డను. దయచేసి నాకు సహాయము చేయుము.

మనలను మనము తగ్గించుకొని, మన పాపములను ఒప్పుకొని మరియు ఆయన సహాయము కొరకు వెదకితే, ఆయన కనికరము మరియు శక్తితో సహాయము చేస్తాడు.

...ఎవరును వేయలేకుండ తీయువాడును, ఎవరును తీయలేకుండ వేయువాడునైన దేవుడు. - ప్రకటన.. 3:7.

మానవ అధికారము అనేది నిజము అయితే దేవుని సార్వభౌమాధికారము అంతిమము.

## 4. దేవుడు ప్రతి అన్యాయమును అభివృద్ధిలోనికి మార్చును!

కొన్నిసార్లు, మనము నమ్మకముగా జీవించినప్పటికీ, జీవితము అన్యాయముగా కనిపించవచ్చును, మనము ఆశ్చర్యపోవచ్చును:



- నేను దేవునికి భయపడుదును- అయినను ఇతరులవలె నేను ఎందుకు ఆశీర్వదించబడలేదు?
- దేవునిని లెక్కచేయనివారు ఎందుకు అభివృద్ధి చెందుచున్నారు?
- నీతిగా జీవించుటలో ఏమైనా విలువ ఉన్నదా?

ప్రియమైన స్నేహితులారా, ప్రపంచములో ఏదైతే అభివృద్ధిగా కనిపిస్తుందో అది తరచుగా తాత్కాలికమైనది. అయితే మీరు ఎదుర్కొను ప్రతి అన్యాయము- దేవుడు దానిని మిమ్మల్ని బలపరచుటకు, అభివృద్ధి చేయుటకు మరియు మిమ్ములను లేవనెత్తుటకు ఉపయోగించును.

యాకోబును చూడుము:

లాబాను మచ్చలున్నవని చెప్పినప్పుడు, దేవుడు మందను మచ్చలున్నవిగా చేశాడు.



లాబాను మచ్చలున్నవని చెప్పినప్పుడు, దేవుడు మందను మచ్చలున్నవిగా చేశాడు.

చారలున్నవని లాబాను చెప్పినప్పుడు, దేవుడు వాటిని చారలుగా చేశాడు.

లాబాను ఎంతగా అణచాలి అనుకున్నాడో, అంతగా దేవుడు అతనిని అభివృద్ధిలోనికి తీసుకొనివచ్చాడు.

... దేవుని ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి... - రోమా.. 8.28.

అన్యాయము కూడ దేవుని చేతులలో సాధనముగా ఉపయోగపడుతుంది.

నీకు వ్యతిరేకముగా ప్రవర్తించువారి విషయమై భయపడవద్దు.

నీ పట్ల తప్పు చేసినవారి విషయమై నిరుత్సాహపడవద్దు.

శత్రువు కీడుకై ఉద్దేశించినప్పుడు, దేవుడు దానిని ఆశీర్వాదముగా మలుస్తాడు.

ఆయనను హత్తుకొనుము- ఆయన ప్రతి అన్యాయమును అభివృద్ధిలోనికి మార్చును.

## 5. దేవుడు దానియొద్దకు నిన్ను తీసికొనివెళ్లినప్పుడు, ఆయన దాని ద్వారా నిన్ను తీసుకొని వచ్చును!

తన జీవితమును కాపాడుకొనుట కొరకు యాకోబు తన తండ్రి ఇంటిని విడిచినప్పుడు, దేనిని తీసికొనిపోలేదు అయితే కేవలము దేవుని వాగ్దానమును మాత్రమే.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission!
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Diploma in Theology &
Bachelor of Theology
Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Qualification :
10th Standard & above
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 56 years

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హళ మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. శాఖ సంఘములు : సంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి
7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
8. శిక్షణ కార్యక్రమములు
9. క్రూసేడులు
10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ అంతర్ ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (చెపక్) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
(వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18 సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. హింది కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. హింది ప్రార్థన : బుధవారము సాయంకాలము 7 గంటలకు
25. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
26. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
27. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
28. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
29. పరివారకుల పునఃసమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
30. తల్లిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
31. రాత్రి ప్రార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
32. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
33. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
35. ఉపోద్ఘాతముల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
36. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, **Post Box 2957**
CHEPAUK, CHENNAI - 600 005.
**Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,**
**Cell : 98410 71852, 95661 31858**
**E.mail : biblecor@yahoo.co.in**

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వారా పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందచేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును (యోబు 19:25)

నా పరిచర్య తొలి దినములలో అనేక శ్రమలను మరియు కష్టములను దేవుడు అనుమతించాడు. నా ఆర్థిక అక్కరలను బట్టి నేను ఎంతగానో చాలా ఒత్తిడికి గురియయ్యాను. నా పరిచర్యను స్థిరపరచుటకు ఒక స్వంత భవనమును కలిగి-యుండుటకు అనే అవకాశము లేకుండ ఉన్నప్పుడు, నేను ఒక స్థలమునుండి మరొక స్థలమునకు వెళ్లవలసియుండేది మరియు నా నివాసము మరియు కార్యాలయము తరచుగా మార్చవలసియుండెను.



నేను 1980వ సంవత్సరములో ఎంతగానో వ్యాధికి గురియయ్యాను. నేను జ్వరముతో మరియు శరీరమంత నొప్పులతో ప్రత్యేకముగా మెడనొప్పితో అనేక దినములు బాధను అనుభవించాను. నేను పరిచర్య చేయుచున్న ప్రదేశము క్రైస్తవ ప్రదేశము కాదు. నా చుట్టు ఉన్న ప్రజలనుండి నాకు ఎటువంటి సహాయము లేకుండెను మరియు నేను అక్కర పరదేశిగా పరిగణించబడ్డాను. నా వ్యాధి మరియు ఒంటరితనము వలన నేను ఎంతగానో బాధను అనుభవించాను. ఇటువంటి పరిస్థితులలో నా స్నేహితులలో ఒకరిని ఒక రాత్రి నాతో ఉండుమని నేను వేడుకొన్నాను. గతములో నా ద్వారా అతడు అనేక సహాయములు పొందుకున్నప్పటికి, నాతో ఉండుటకు అతడు తిరస్కరించాడు. నేను ఆ రాత్రి ఎంతగానో బాధకు గురియయ్యాను.

మరుసటి ఉదయమున, కొంతమంది ప్రజలు వచ్చి నన్ను ప్రభుత్వ వైద్యశాలలో జాయిన్ చేయించారు మరియు నన్ను ఒంటరిగా విడిచిపెట్టి పోయారు. నేను ఇంకను ఆ వ్యాధినుండి బాధపడుచు ఉంటిని. అనేక రోజుల తరువాత, నాకు సర్జరీ చేయాలని వైద్యులు నిర్ణయించారు మరియు అన్ని ఏర్పాట్లు చేశారు. నా పరిస్థితుల వలన, నేను సర్జరీ ద్వారా వెళ్లుటకు కోరుకొనలేదు కాబట్టి నేను ప్రార్థించుటకు ప్రారంభము చేశాను. పరిచర్య కొరకు ఏ విధముగా నేను అనేక సమస్యలను ఎదుర్కొనుచుంటినో నేను దేవునికి తెలియజేయుచుంటిని. లోక భోగ-ముల కొరకు నాకు అనేక మార్గ-ములు ఉన్నప్పటికీ. నా చర్య అంతయు నేను చెప్పుకొనగా నీవు నాకు ఉత్తరమిచ్చితివి. (కీర్తనలు 119:26).



ఒక రోజు రాత్రి, నేను ప్రార్థించుచుండగా దేవుని శాంతిని అనుభవించాను. నా శరీరములో వ్యాధినుండి విడుదలను నేను భావించగలిగాను. నేను దానిని సంపూర్ణముగా విశ్వసించి తెలియజేయవలసిన వైద్యునికి నా అనుభవమును తెలియజేశాను. ఆయన నా పట్ల కనికరమును చూపి నాతో, యేసుక్రీస్తు వారిని స్వస్థపరచాలని చెప్పుచు అనేకమంది క్రైస్తవులు చికిత్సను తిరస్కరిస్తారని నాకు తెలుసు. మీరు కూడ అదే తెలియజేశారు. నా సర్జరీ లేక మెడిసిన్ విషయములో మాటి మాటికీ మాట్లాడకుండ అతడు నన్ను విడిచిపెట్టాడు. నేను విశ్వసించిన ప్రకారము దేవుడు దానిని నా జీవితములో చేశాడు.



దేవుడు నన్ను సంపూర్ణముగా స్వస్థపరచాడు. దాదాపు 46 సంవత్సరములు గడిచాయి. ఆ వ్యాధి మరల నన్ను ఎన్నటికీ తాకలేదు. నేను సరిలేని మరియు అవమాన దారులలో వాహనములను నడుపవలసి యున్నప్పటికీ, నేను ఆ వెన్ను నొప్పిని లేక మెడ నొప్పిని పొందుకొనలేదు. నేను దాదాపు దినములో 20 గంటలు పనిచేయుదును, ఈ సమయములో నేను కార్యాలయములో లేక ఎక్కడో ఒకచోట వాక్యమును చెప్పుచు ఉంటాను. సాధారణముగా నేను అలసిపోను, దేవుడు నన్ను స్వస్థపరచటము మాత్రమే కాదు గాని అనేక విధములుగా నన్ను ఆశీర్వ-దించాడు. ఒకే ఒక స్నేహితుడు నన్ను మరచిపోయాడు. అయితే నేడు దేవుడు ప్రపంచమంతట అనేకమంది స్నేహితులను నాకు ఇచ్చాడు, అంతేకాకుండ నన్ను మరియు నా పరిచర్యను ఆశీర్వదించాడు.



ప్రియమైన స్నేహితులారా, మన ప్రభువైన యేసు చాలా ప్రత్యేకమైనవాడు మరియు అతడు దేనికైనా ప్రతిదానికీ అతీతుడు. మనము ఆయనను మన నిజమైన స్నేహితుడిగా మరియు దేవునిగా పరిగణించి-నట్లయితే, ఆయన మనలను ఈ చీకటి ప్రపంచములో సరియైన సమయములో సరియైన మార్గములో నడిపిస్తాడు. మీరు ఆయనను మీ ప్రభువుగా మరియు రక్షకుడిగా మీ వ్యక్తిగత జీవితములో అంగీకరించక పోయినట్లయితే, ఇప్పుడే ఆయనను అంగీకరించుము, మరియు ఆయనను సేవించుటకు ప్రారంభము చేయుము. ఆయన నిన్ను నిశ్చయముగా సంరక్షితమైన మార్గములో నడిపించును. ఆయన నన్ను ప్రతిరోజు నడిపిస్తున్నాడు మరియు ఆయన బిడ్డలను కూడ నడిపిస్తాడని నేను నిశ్చయముగా ఎరుగుదును.

నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను. (యెషయా 43:19).

*****************

6వ పేజీ తరువాయి భాగము



నేను నీ దేవుడనైన యెహోవాను.... నేను యీ భూమిని నీకును మరియు నీ సంతానమునకు ఇచ్చెదను..

...నేను నీ దేవుడనైన యెహోవాను... నేను యీ భూమిని నీకును మరియు నీ సంతానమునకు ఇచ్చెదను.. ఆదికాండము 28:13.

అతడు వట్టి చేతులతో, భయముతో తన భవిష్యత్తును గురించి ఏమియు తెలియక తన ఇంటిని విడిచిపెట్టాడు.

మొదటగా, లాబాను గృహములో జీవితము చక్కగా అనిపించినది. అయితే దినములు గడుచుకొలది, అది శత్రుత్వముగా మార్పు చెందినది. లాబాను మరియు అతని కుమారులు అసూయను పెంచుకున్నారు మరియు వారి వైఖరి మారిపోయినది.

...యాకోబు లాబాను ముఖమును చూచాడు... అది నిన్న మొన్న ఉండినట్లు ఇప్పుడు నాయెడల ఉండలేదు. - ఆదికాండము 31:2,5.

యాకోబు కష్టమును ఎదుర్కొన్నప్పటికీ, దేవుడు అతనితో కూడ ఉండెను.

సమయము వచ్చినప్పుడు, దేవుడు తిరిగి వెళ్లమని చెప్పాడు.

లాబాను యాకోబును వట్టి చేతులతో పంపించుటకు ఉద్దేశించినప్పటికీ దేవుడు జోక్యము చేసుకున్నాడు.

యాకోబు ఈ విధముగా సాక్ష్యమిచ్చాడు:

నా తండ్రి దేవుడు నాకు తోడై యుండని యెడల నిశ్చయముగా నీవు నన్ను వట్టి చేతులతోనే పంపివేసియుందువు... - ఆదికాండము 31:42

అయితే దేవుడు దానిని అనుమతించలేదు. ఆయన సమస్తమును పునరుద్ధరించి తన వాగ్దానమును నెరవేర్చాడు.

దేవుడు సమస్తమును సరియైన సమయములో చేయును.

మీరు వేచియున్నట్లయితే.

- ప్రమోషన్ కొరకు
- అభివృద్ధి కొరకు
- పురోగతి కొరకు

దేవుడు మీకు జ్ఞాపకము చేయుచున్నాడు:

ఇది సమయము అని దేవుడు చెప్పినప్పుడు ఎవరు దానిని ఆపలేరు.

ధైర్యముగా ఉండుము.

బలవంతులరై యుండుము.

సరియైన సమయములో, దేవుడు తరువాయి తలుపును తెరుస్తారు.

ప్రియమైన స్నేహితులారా, ప్రజలు మనకు వ్యతిరేకముగా ప్రణాళికలు రచించవచ్చును, మరియు శత్రువు మన యెదుట ఉచ్చులను ఏర్పాటుచేయవచ్చును- అయితే దేవుడు మనలను నాశనము చేయుటకు ఎప్పటికిని వాటిని అనుమతించడు.

మనము తన వాగ్దానములను గట్టిగా పట్టుకొనవలసినవారమై యున్నాము.

నీమీదపడు నీ శత్రువులను యెహోవా నీ యెదుట హతములగునట్లు చేయును, వారొక త్రోవను నీ మీదికి బయలుదేరి వచ్చి యేడు త్రోవల నీ యెదుట నుండి పారిపోవుదురు. ద్వితీయో... 28:7

మనము దేనిని ఎదుర్కొన్నప్పటికీ, దేవుడు మనతో నిలిచియుండును. ఆయన మాట మనకు జ్ఞాపకము చేయునదేమనగా:

నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును. - కీర్తన 34:19.

అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడై యుండెదను. - కీర్తనలు 91:15

దేవుడు మనకు దూరముగా లేడు- ఆయన మనతో ఉన్నాడు. ప్రతి శ్రమలో ఆయన మన ప్రక్కన నడిచి దాని ద్వారా మనలను నడిపించి ముగింపువరకు ఆయన మనలను విడనాడడు.

ఆయన మిమ్ములను విడిచిపెట్టడు

ఆయన మీకు ఓటమిని తీసుకొని రాలేదు

ఆయన నీ కొరకు సిద్ధపరచిన గమ్యస్థానము చేరువరకు నిన్ను నాశనము చేయుటకు ఆయన దేనిని అనుమతించడు.

ఆయన వాగ్దానములమీద ఆనుకొని-యుండుము:

...అబ్రామా, భయపడకుము, నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికముగునని చెప్పెను. - ఆదికాండము 15:1.

( నీ స్వంత పేరును ఆ స్థానములో ఉంచు-కొనుము- ఆయన వాగ్దానము వ్యక్తిగతానికి సంబంధించి-నది)

ఆశీర్వాదకరమైన నెలను గడుపుము!

-----------------

**గమనిక**

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకులు


# నెహెమ్యా బైబిల్ కళాశాల

ప్రతిధ్వనించు పిలుపు సంస్థ — రెసిడెన్షియల్- హిందీ మరియు సాయంకాలము- తమిళ్

**26వ గ్రాడ్యుయేషన్ కార్యక్రమము** జూలై 04, 2026 శనివారము, సాయంకాలము 5 గంటలకు



ప్రత్యేక అతిథి:
రెవరెండ్. డాక్టర్. యస్. జె. కింగ్స్లే,
(జి. జీసస్ కాల్)

బాలర్ కల్వి నిలయం హాల్ వద్ద
యమ్. ఆర్. సి సెంటర్, అనిత మెట్రిక్యులేషన్ పాఠశాల కాంపౌండ్, 5 6, రిథర్డన్ రోడ్
వెపరి, చెన్నై- 600 007

- 2026-2027వ సంవత్సరమునకుగాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి!
- అర్హత కలిగిన విద్యార్థులను సిఫారసు చేయుము!!
- రెసిడెన్షియల్ పురుష హిందీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందుబాటులో ఉన్నది!!!
- 2026-2027వ అకాడమిక్ సంవత్సరమునకుగాను తరగతులు జూన్ 01వ తేదిన ప్రారంభమగును!!!!

ప్రార్థించి పాలుపంపులుపొందుము!

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### *2. Bank : ICICI Bank*

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-     జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**

on 6th JUNE , 2026

**If un-delivered please return to:**

**ECHO OF HIS CALL (TELUGU)**

**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**